

## డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 004. | ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే | 5.00 |
| 005. | త్రిముఖి గాయత్రీమాత ధ్యానవిధానము | 5.00 |
| 006. | కాలము - లక్ష్యము | 5.00 |
| 007. | యుగసైనికులుగా మన కర్తవ్యము | 5.00 |
| 008. | భూమిపై సశరీరంగా ఉన్న కల్కి అవతారమూర్తి | 5.00 |
| 009. | శ్రీచక్రము | 5.00 |
| 010. | మహాత్ములు నివసించిన స్థల ప్రభావము | 3.00 |
| 011. | 10 ఆసనాలు | 3.00 |
| 012. | సూర్య నమస్కారములు | 3.00 |
| 013. | టైమ్ అండ్ స్పేస్‌ని అధిగమించే ప్రక్రియ | 3.00 |
| 014. | కృష్ణ చేతనత్వం వైపు ప్రయాణం | 3.00 |
| 015. | పృథ్వీగ్రహానికి రక్షణా కవచం | 3.00 |
| 016. | నిరంతర మౌనము | 3.00 |
| 017. | ఒకే విశ్వము - ఒకే ధర్మము - ఒకే భాష | 3.00 |
| 018. | సమస్యల పరిష్కారానికి 3 అద్భుత సూత్రాలు | 3.00 |
| 019. | హిమాలయ శక్తిధారలు | 3.00 |
| 020. | వైద్యాలయము - విద్యాలయము - దేవాలయము | 3.00 |
| 021. | సమయదానము - అంశదానము - ప్రతిభాదానము | 3.00 |

ప్రతులకు: పి. సీతారాముడు. 7-3-14, నర్సయ్య అగ్రహారం, భీమవరం - 534 203. ఫోన్ నెం. 08816 - 231755.

# ఈనాటి ఈశ్వరేచ్ఛ పృథ్వి స్వర్గంగా మారటం



Mission RK

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

ఎడిటర్ : పి. సీతారాముడు

శ్రీసుభాను నామ సంవత్సరం,
ఫాల్గుణ బహుళ అమావాస్య శనివారం.
20.3.04.

వెల : రూ. 3.00 (పోస్టేజి అదనం)

ప్రతులకు :
పి. సీతారాముడు,
H/o. శ్రీ కె. భాస్కరరావు,
7-3-14, నర్సయ్య అగ్రహారం,
భీమవరం - 534 203.
ఫోన్ నెం. 08816 - 231755.

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం.

ప్రింటర్స్ :
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం.



# ఈనాటి ఈశ్వరేచ్ఛ పృథ్వి స్వర్గంగా మారటం

22.1.04 సాయంత్రం
శ్రీ దుర్గా గాయత్రి శక్తిపీఠం, భీమునిపట్నంలో
మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసం నుండి

శ్రీ గుత్తి కిశోర్‌బాబు,
వినాయక ఎస్టేట్స్, పెందుర్తి,
విశాఖపట్నం వారి సౌజన్యంతో

ఓం............ ఓం............ ఓం............

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురవే నమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవే నమః

అసతోమా సద్గమయా
తమసోమా జ్యోతిర్గమయా
మృత్యోర్మా అమృతంగమయా

1942 లో గురువుగారు అఖండజ్యోతి పత్రిక స్టార్ట్ చేసినప్పుడు గాయత్రీ దేవి బొమ్మ పెట్టి దాని క్రిందన హిందీలో "ఈ పృథ్విని స్వర్గంగా మార్చటానికి గాయత్రీ మంత్రాన్ని ఉపయోగించుకుంటున్నాము" అని ఒక కొటేషన్ వ్రాశారు.

మరి ఈ గాయత్రీ మంత్రంతో స్వర్గం ఎలా వస్తుందో మనకు తెలుసా? ఈ గాయత్రీ మంత్రాన్ని ఉపయోగించుకుని భూమి మీద స్వర్గావతరణ తెచ్చుకోగల్గుతున్నామా? దానికి మన ప్రయత్నాలు ఏమిటి అన్నది మనం ఆలోచించుకోవాలి.



✧ ఈ యుగసంధి కాలంలో ఈశ్వరేచ్ఛకు అనుగుణ్యంగా కనుక ప్రయత్నాలు చేయగలిగితే, కచ్చితంగా మీరు అమరులైపోతారు. మీకు మృత్యువు ఉండదు. నేను తెలిసే చెప్తున్నాను.

కానీ మృత్యువు ఉండదు అంటే, మీరు చనిపోరు, ఈ భౌతిక శరీరంలోనే ఉంటారు అని కాదు నా ఉద్దేశ్యం. శరీరాలు మారతాయి. కాని మీరు ఆ మార్పు తెల్సుకోగలుగుతారు. "గురుదేవుల ఉద్బోధన - జాగృత ఆత్మల బాధ్యత" అనే పుస్తకంలో ఈజిప్షియన్ కల్చర్‌కి సంబంధించిన బొమ్మలు పెట్టటంలో ఉద్దేశ్యం అది.

❀ నా దగ్గరకు వచ్చేవాళ్ళల్లో నూటికి 90 శాతం మంది కచ్చితంగా ఈజిప్టుకి చెందిన వాళ్ళే.

వాళ్ళకి ఈ బొమ్మలు చాలా ఉపయోగపడతాయి. కానీ ఈజిప్టుకి చెందనివాళ్ళకి ఉపయోగపడవా? నేను నా స్నేహితుల కోసం రసగుల్లాలు తయారు చేయించాను. ఆ స్నేహితులతోపాటు ఇంకొకడు ఎవడో నాకు తెలియని వ్యక్తి వచ్చాడు. అతనికి రసగుల్లా ఇస్తానా, ఇవ్వనా? ఒకవేళ మేము ఈజిప్టులో పుట్టకపోతే సార్? అంటారేమో అని చెప్తున్నాను. ఏమీ అవదు. అప్పటికీ ఇది మీకు ఉపయోగపడుతుంది.

✷ ఒకటి గుర్తుంచుకోండి, ఎప్పుడైనా గురుదేవులు లాంటి ఒక మహావ్యక్తి అవతరణ చెందినప్పుడు ఆయన ఒక్కడూ రాడు. ఆయనతో పాటు ఆయన పని చేసిపెట్టే వాళ్ళు కూడా వస్తారు.

కానీ రాముడితో పరిచయమయ్యే వరకు కూడా హనుమంతుడికి రాముడి పని ఏం చేయాలో అర్థం కాలేదు. చిన్నప్పటికే అన్ని వరదానాలు హనుమంతుడికి వచ్చేసాయి. కానీ వాలి దెబ్బకు భయపడి సుగ్రీవుడు వీళ్ళు ఆ ఋష్యమూక పర్వతం మీద ఉండేవారు. తరవాత ఎప్పటికో రాముడు వచ్చాడు. అప్పటి వరకు ఈ రాముడు యొక్క పని చేయటానికే నేను భూమి మీద అవతరించాను అని హనుమంతుడికి తెలియదు.

***ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే,***

మీ స్థితి కూడా అలాగే ఉన్నది. ఆ గురువు ఎదురుగుండా వచ్చి ఇంత చెప్తోన్నా కూడా "ఎందుకైనా మంచిది దూరంగా ఉందాం. అసలు ఈయన దగ్గరికి వెళ్ళకుండా ఉంటే చాలా మంచిది. ఏమిటో గాయత్రి అంటాడు, యజ్ఞాలు అంటాడు" అనుకుంటున్నారు.

శ్రీ జాగ్రత్త, మీరు ఆ అవకాశం పోగొట్టుకుంటారు.



ఒకవేళ మీరు రాక్షసులే అయివుండి, ఇది వరకు జన్మలలో ఆ గురువు యొక్క శిష్యులు కాకుండా ఉన్నా ఇప్పుడు మారండి. విభీషణుడు మారాడుకదా! అంచేత అప్పుడు కూడా పొలిటికల్ మార్పులు ఉండేవి.

❋ సరే, గురువుని కలిశాం. కలిశాక ఏం చేస్తున్నాం? ఏమీ చేయటం లేదు.

***ఏం చేయాలో ఆ లక్ష్యం గుర్తుంచుకోండి,***

భూమిని స్వర్గంగా మార్చాలి.

అంతకంటే చిన్న లక్ష్యం మనకి పనికిరాదు. ఈ లక్ష్యం మావల్ల ఎక్కడవుతుంది అనకండి. "రావణాసురుడ్ని చంపటానికి ఋషులు వాళ్ళూ ప్రయత్నించినా ఏమీ అవలేదు, ఒక చిన్న కోతిని నేనేం చేస్తానండీ" అని ఆ వానరులు అనలేదు.

✧ గురుదేవులు మీకు పరిచయమయ్యారు అంటేనే మీరు ఈ లక్ష్యంతో పుట్టినవాళ్ళని అర్థం.

శిరిడీసాయి జీవితాన్ని చదవమనేది అందుకు.

✿ మీ ఇంటికి అడుక్కోవటానికి వచ్చిన వ్యక్తి కూడా మీతో ఋణానుబంధం ఉండే వస్తాడు. లేకపోతే మీ ఇంటికి అడుక్కోవటానికి రాడు.

అంచేత వాళ్ళను తిట్టకండి. ఇస్తే ఇవ్వు, లేకపోతే ఊరుకో. ఎంచేత? ఋణానుబంధం ఉంది. రేపు ఎక్కడో మళ్ళా నీకు జీవితంలో గ్యారంటీగా తగుల్తాడు.

✵ ఇంతటి మహావ్యక్తి యొక్క మాటలు మనం ఇక్కడ కూర్చుని వింటున్నామంటే, ఋణాను బంధం లేకుండా వింటున్నామనా మీ ఉద్దేశ్యం?

అడుక్కునేవాడు మీ ఇంటికి వస్తేనే ఋణాను బంధం ఉంటే తప్ప రాలేడు అని శిరిడీసాయి బల్ల గుద్ది మరీ చెప్తూ వుంటే, "నేను మీకు అనేక జన్మల బట్టీ గురువుగా ఉన్నాను. మీరు ఈ జన్మలో ఈ పని చేయండి" అని ఆయన స్పష్టంగా చెప్తూవుంటే, మనం ఆయన గురించి పట్టించుకోకుండా ఏదేదో పన్లు చేస్తూవుంటే?

శ్రీ భయపెట్టటానికి నేను చెప్పటంలేదు కాని, గురు ద్రోహం క్రింద చాలా తీవ్రమైనటువంటి ఫలితాలు అనుభవించాల్సి వస్తుంది.

కాని ఇక్కడ గురుద్రోహం క్రింద అంటే, "నేను గాయత్రీ చేసేసుకోవాలా మాష్టారు?"

మీరు ఏం చేసుకుంటున్నారో అది చేసుకోండి. మారకండి. మీ లక్ష్యం మారాలి.



✧ మీరు పనులు ఏమీ మార్చుకోవక్కరలేదు. మీ ఉద్యోగాలు మానుకోవక్కర్లేదు, మీ పిల్లల్ని వది లేయక్కర్లేదు, ఏమీ మార్చుకోవక్కర్లేదు.

మీ మనోభూమి ఉందే, దానిని "ఒక అద్భుతమైనటు వంటి కారణజన్ములుగా మనము యుగసంధి కాలంలో పుట్టాము" అనే దిశలో పెట్టుకోండి.

యుగసంధి కాలంలో పుట్టి ఇది యుగసంధి అని తెలియనటువంటి వాళ్ళు చాలామంది ఉన్నారు. ఇంత కమ్యూనికేషన్స్ సిస్టమ్స్, వెబ్‌సైట్స్ ఉండి యుగసంధి అంటే ఏమిటో చాలామందికి తెలీదు.

*యుగసంధి అంటే ఏమిటో ఇప్పుడు మీకు అర్థమైంది కదా,*

సూర్యుడు మీనరాశిలోంచి కుంభరాశిలోకి వెళ్తు న్నాడు. ఆ కుంభరాశిలోకి వెళ్ళేటప్పుడు వచ్చేటటువంటి మార్పులు ఈ 2250 సంవత్సరం వరకూ ఉంటాయి. ఆ తరవాత ఈ యుగసంధి కాలం యొక్క ఫలితాలు ఇంకొక 2,400 సంవత్సరాలు, అంటే 4650 సంవత్సరం వరకు వస్తాయి.

మరి అంత పెద్ద అవకాశానికి మీ జీవితాన్ని ఎలా మలచుకోవాలి?

నేను డైరెక్ట్‌గానే చెప్తున్నాను. మీలో ఎవరికైనా ధైర్యం ఉండి, "ఏం పరవాలేదు మాష్టారు, మీరు తినే గంజినీళ్ళు, చారు అన్నము నేనూ తింటాను, వచ్చేస్తాను" అంటే, వచ్చేసేయండి.

**ఎక్కడికి?**

నా దగ్గరకు రావక్కర్లేదు. గురువుల యొక్క ఆశీర్వచనంతో ఏర్పడిన ఇటువంటి అద్భుతమైన క్షేత్రాలు ఉన్నాయి. వాటిలో ఉండిపోండి.

"ఉండండి మాష్టారు! ఆలోచించి చెప్తాను."

నువ్వు చించుతూ ఉండు.

ఈ లోపల యుగసంధి వెళ్ళిపోతుంది.

తరవాత నెక్స్ట్ పాయింట్‌కి రండి.

- మన పరివార్‌లో ప్రతి ఒక్కరూ దుష్ప్రవృత్తులు, దుర్భావనలతో నిండిన చీకటి యుగము గడిచి పోయినది అనే విశ్వాసము కలిగి ఉండాలి.

ఆ మాట అర్థం చేసుకోండి. ఇదంతా చూస్తూ వుంటే మీకు ఏమనిపిస్తుందంటే, "ఏముంది, అంతా గందరగోళంగా ఉంది, ఇది ఏం మారింది?" అని. కానీ మీకు ఆ విశ్వాసం ఉండాలి.



**ఏం విశ్వాసం ఉండాలి?**

దుష్ప్రవృత్తుల, దుర్భావనలతో నిండిన చీకటి యుగం గడిచిపోయింది అనే విశ్వాసాన్ని కలిగి ఉండాలి.

చాలామందికి విశ్వాసం అంటే ఏమిటో తెలీదు. శ్వాస అంటే ఏమిటో తెలుసు కదా, శ్వాస అంటే ఊపిరి.

వి-శ్వాసము అంటే విశిష్టమైన ఊపిరి.

- అంచేత మీరు విశ్వాసం కలిగి ఉంటారా, ఉండరా అన్నది మీ ఊపిరి మీద ఆధారపడి ఉంటుంది.

**మీరు పీల్చే ఊపిరి మీ జీవితాన్ని మార్చేస్తుంది.**
**మీ మూడ్స్‌ని మార్చేస్తుంది.**

కోపంగా ఉండేవాడి శ్వాస, శాంతంగా ఉండే వాడి శ్వాస చూసుకుంటే తేడా మీకే అర్థమవుతుంది.

ఇవంతా టెక్నిక్స్ అంతే. అంచేత విశ్వాసం ఉండాలి అంటే మీరు ఒక విశిష్టమైనటువంటి శ్వాస పీల్చుకోవటం నేర్చుకోవాలి. కాని విశ్వాసానికి, ఊపిరి పీల్చుకోవటానికి గల సంబంధం మర్చిపోయాం.

- లార్డ్ మెకాలే జిందాబాద్!

ఆ ఇంగ్లీష్ చదువులు చదివి అటు ఇంగ్లీష్ రాదు, ఇటు మన విశ్వాసాలు అవీ కూడా రావు.

*మం ఎలాగ?*

మొదలెట్టవలసిందే!

విశిష్టమైన శ్వాస ఎలాగ ఉంటుందంటే, రెండు రకాలైనటువంటి విశిష్టమైన శ్వాసలే ఉంటాయి.

ఒక శ్వాస శ్రద్ధకు సంబంధించినది,
ఇంకొక శ్వాస విశ్వాసానికి సంబంధించినది.

విశ్వాసము అంటే నమ్మకం.

సీరియస్ కండిషన్ రాగానే ఎంత హోమియో పతి, ఎంత ఆయుర్వేదిక్ అయినా ఎక్కడికి పరిగెడ తాడు? ..... మీ విశ్వాసం అది. మిగతా వాళ్ళ సంగతి ఎందుకు, నాకు ఏదైనా సీరియస్ అయి వెళ్ళాలంటే, నేను ఆయుర్వేదిక్ డాక్టరు, హోమియోపతి డాక్టర్ దగ్గరికి వెళ్ళను. ఎవరి దగ్గరకు వెళతాను అంటే అల్లోపతిక్. ఎన్ని కబుర్లు చెప్తామో మళ్ళా వాళ్ళ మీద.

❀ నాకు తెలిసి భగవంతుడు తర్వాత తిట్లు తింటోన్న వాళ్ళు డాక్టర్లే. ఎన్ని తిట్లు తిట్టినా మీకు అపద వచ్చినప్పుడు ఆ డాక్టరే దేవుడులాగ కనిపిస్తాడు.

డాక్టర్ రాకపోతే మీకు ఎంత కోపం వచ్చేస్తుందో. డాక్టర్ రాగానే మీకు ఎంత ధైర్యం వచ్చేస్తుందో! డాక్టర్



రానప్పుడు ఉన్న భయం, డాక్టర్ రాగానే ఎందుకొచ్చింది? ధైర్యం, విశ్వాసం! ఆ విశ్వాసం గురువు గారిమీద తెచ్చు కోండి. తెచ్చుకుంటే వస్తుంది అంతా.

పేషెంట్స్ కెన్ బి క్రియేటెడ్.

*అంచేత ఏం విశ్వాసం ఉండాలి మనకి?*

దుష్ప్రవృత్తుల, దుర్భావనలతో నిండిన చీకటి యుగం గడిచిపోయింది అనే విశ్వాసాన్ని కలిగి ఉండాలి.

ఈ విషయాలు అన్నీ చెప్పటానికే మిమ్మల్ని అందర్నీ ఒకచోటికి చేర్చాను అని 1971 లో చెప్పినటు వంటి గురువుగారి యొక్క ఆవేదన ఈనాటికీ అలాగే ఉంది. అప్పుడు విన్నవాళ్ళు అప్పుడు విన్నారు. ఇప్పుడు విన్నవాళ్ళు ఇప్పుడు వింటారు. కానీ మన బాధ్యత ఏమిటి అనేది అంతగా ఎవరూ ఆలోచించటం లేదు.

*ఈ క్లాస్ యొక్క మొత్తం ఇంపార్టెన్స్ ఏమిటంటే,*

మనం యుగసంధిలో ఉన్నాము.

ఈ యుగసంధి అనేది ఈశ్వరుని యొక్క ఇచ్ఛ.

ఆ ఈశ్వరేచ్ఛలో మనలాంటి వాళ్ళకి విశేషమైన బాధ్యతలు ఉన్నాయి.

అది గుర్తుచేసుకోండి.

**ఈ బాధ్యతలు దేనికోరకు ఉపయోగపడతాయి అంటే,**

పృథ్విని స్వర్గంగా మార్చటానికి.

❋ మనం చేసే ప్రతి పని యొక్క ఉద్దేశ్యం ఏమవ్వాలి అంటే, ఈ పృథ్వి స్వర్గంగా మారిపోవాలి.

చాలామంది ఏమనుకుంటారు అంటే, పృథ్వి స్వర్గంగా మారిపోవాలి అంటే అందమైన ఉపవనాలు, పరిస్థితులు అవన్నీ ఉంటే స్వర్గంగా మారుతుంది అని.

అమరులు ఎక్కడ ఉంటారో అది స్వర్గం.

**స్వర్గంలో ఎవరుంటారు?**

దేవతలు, అమరులు ఉంటారు. అమరులు అంటే? అంచేత మీరు మరణం లేనివాళ్ళయితే పృథ్వి స్వర్గంగా మారిపోతుంది అన్నది మర్చిపోయాం మనం.

ॐ పృథ్విని కాదు మీరు మార్చాల్సింది,
మీరు అమరులుగా మారండి.
మీరు మృత్యువు లేనటువంటి స్థితికి ఎదగండి.

శిరిడీసాయి, సత్యసాయి, సి.వి.వి, బ్లావెట్స్కీ, అనేకమంది గురువులు శరీరం వదిలేశాక కూడా భౌతికంగా కనిపిస్తూనే ఉన్నారు. అలాంటి అనుభవాలు మీలో కూడా చాలామందికి జరిగిఉంటాయి.



మీకు ఉండే విశ్వాసం బట్టి ఆ సంఘటనలు జరుగుతూవుంటాయి. అంచేత గురువు మీద ఆ విశ్వాసం డెవలప్ చేసుకోండి.

ॐ ఎంత అద్భుతమైన వ్యక్తితో మీకు పరిచయం ఉన్నదో ఆలోచించుకోండి. ఆ వ్యక్తి చెప్పింది మానేసి మీ చుట్టుప్రక్కల వాళ్ళు చెప్పింది వినేసి "మేము తరవాత చేస్తాం!" అంటే,

*నువ్వు ఎవరికి ప్రాముఖ్యత ఇచ్చినట్టు?*
నీ శ్వాస గురువుగారితో కలవలేదు,
మీ ప్రక్కింటి వాళ్ళతో కలిసింది.

జాగ్రత్తగా అది అర్థం చేసుకోండి. ఆ అవగాహన తెచ్చుకోండి.

స్వస్తి

